teenmaardesk@gmail.com

RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు ...

తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 03 | సంచిక : 141 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | సోమవారం | 16 సెప్టెంబర్ 2024 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.


## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి లేఖ

### సెప్టెంబర్ 17 ప్రజా పాలనా దినోత్సవ ఆహ్వానంకు ధన్యవాదాలు



తెలంగాణ బ్యూరో, సెప్టెంబర్ 15 (తీన్మార్ న్యూస్): తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి లేఖ రాశారు. సెప్టెంబర్ 17న ప్రతిపాదిత ప్రజా పాలనా దినోత్సవం కోసం ఆహ్వానం పంపినందుకు ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ విముక్తి కోసం అమరవీరుల త్యాగానికి సెప్టెంబర్ 17వ తేదీని స్మరించుకుంటూ నిర్వహిస్తున్న కార్యక్రమానికి తానూ హాజరు కాలేక పోతున్నానంటూ

మిగతా 2 లో



## గాంధీ, కౌశిక్ రెడ్డిల వివాదంపై సీఎం కీలక వ్యాఖ్యలు

### తమ కార్యకర్తలు ఎవరి జోలికి వెళ్లబోరని ప్రకటన

ఎమ్మెల్యేలు అరికెపూడి గాంధీ, పాడి కౌశిక్ రెడ్డిల వివాదంపై సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. తమ కార్యకర్తలు ఎవరి జోలికి వెళ్లబోరని తెలిపారు. కానీ, ఎవరైనా తమ జోలికి వస్తే మాత్రం వదిలిపెట్టరు అని స్వీట్ వార్నింగ్ ఇచ్చారు.

హైదరాబాద్, సెప్టెంబర్ 15 (తీన్మార్ న్యూస్):కాంగ్రెస్ కార్యకర్తలకు నేను అండగా ఉంటా. మహేశ్ కుమార్ గౌడ్ సౌమ్యుడు ఏం కాదు అనుకుంటున్నారేమో. ఆయన వెనుక నేనుంటా అని ఘాటు వ్యాఖ్యలు చేశారు. అసలు రా చూసుకుందాం అని ముందు కౌశిక్ రెడ్డి ఎందుకు అనాల్సి

మిగతా 2 లో

## సీఎం రేవంత్ రెడ్డి సంచలన ప్రకటన

### రాజీవ్ గాంధీ విగ్రహానంను ఆవిష్కరిస్తున్నట్లు ప్రకటన

హైదరాబాద్, సెప్టెంబర్ 15 (తీన్మార్ న్యూస్): తెలంగాణాలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత పాలనలో తనదైన స్టైల్ లో ముందుకు వెళ్తుంది. ఈక్రమంలో ఒక వైపు గత ప్రభుత్వం వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్తునే

మిగతా 2 లో



## రిజర్వేషన్ల పెంపుపై జిల్లాల్లో పర్యటించనున్న బీసీ కమిషన్




తెలంగాణ బ్యూరో, సెప్టెంబర్ 15 (తీన్మార్ న్యూస్): కులగణన, లోకల్ బాడీల్లో బీసీ రిజర్వేషన్ల పెంపుపై జిల్లాల్లో బీసీ కమిషన్ పర్యటించనుంది. ఇందులో భాగంగా బీసీ రిజర్వేషన్ల పెంపు, కుల గణనలో పరిగణలోకి తీసుకోవాల్సిన అంశాలపై కుల సంఘాల నేతలు, బీసీ మేధావుల నుంచి సలహాలు, సూచనలు తీసు కోనున్నారు. వచ్చే వారంలో జిల్లాల టూర్ షెడ్యూల్ రిలీజ్ చేస్తామని బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ తెలిపారు. శనివారం ఖైరతాబాద్‌లోని కమిషన్ కార్యాలయంలో చైర్మన్ నిరంజన్, మెంబర్లు బాలలక్ష్మి, సురేందర్, జయప్రకాశ్‌తో పంచాయతీ రాజ్ సెక్రటరీ లోకేశ్ కుమార్, కమిషనర్ అనితా రాంచంద్రన్, బీసీ వెల్ఫేర్ కమిషనర్, కమిషన్ మెంబర్ సెక్రటరీ బాలమాయదేవి సమావేశమయ్యారు. ముఖ్యంగా గతంలో జరిగిన పంచాయతీ ఎన్నికలు, అందులో సామాజిక వర్గాల వారీగా రిజర్వేషన్ల ఖరారు, కులగణన విధి విధానాలపై చర్చించారు. కులగణనపై ప్రభుత్వం కొద్ది నెలల క్రితం కేబినెట్‌లో నిర్ణయం తీసుకోగా, రూ.150 కోట్లకు అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ ఇచ్చింది. కులగణన చేసేందుకు గైడ్‌లైన్స్, గణనలో అడగాల్సిన ప్రశ్నలు ఖరారు చేయగా త్వరలో సీఎం దృష్టికి తీసుకెళ్లేందుకు కమిషన్ ప్రయత్నాలు చేస్తున్నది.




## ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలుకు సర్కార్ అడుగులు

### కేంద్ర సహాయంకై రూపొందిస్తున్న మార్గదర్శకాలు

### గత ప్రభుత్వంలో తప్పిదాలకు అవకాశం లేకుండా నిర్ణయం

ఇందిరమ్మ ఇండ్ల పథకానికి కేంద్రం నుంచి సహాయం తీసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తున్నది. కేంద్రం నిబంధనల మేరకు తెలంగాణ హౌసింగ్ శాఖ నిబంధనలను సిద్ధం చేస్తున్నది. గతంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం నిర్ణయాల కారణంగా ఇండ్ల నిర్మాణానికి కేంద్రం నుంచి ఎలాంటి సహాయమూ అందలేదు. దీంతో ఆ తప్పిదం పునరావృతం కాకుండా ఈ ప్రభుత్వం జాగ్రత్తలు తీసుకుంటున్నది. ఇండ్ల నిర్మాణాలకు నిధులు వచ్చే విధంగా మార్గదర్శకాలు తయారు చేస్తున్నది.




.. వివరాలు 2లో



## వినాయక నిమజ్జనం సందర్భంగా రాత్రి 2 గం. వరకు మెట్రో సేవలు


హైదరాబాద్, సెప్టెంబర్ 15 (తీన్మార్ న్యూస్): వినాయక నిమజ్జనం సందర్భంగా హైదరాబాద్ మెట్రో ప్రయాణికులకు శుభవార్త అందించింది. ఈ నెల 17 మంగళవారం రోజు వినాయక నిమజ్జనం సందర్భంగా మెట్రో సేవలు రాత్రి 2 గంటల వరకు పొడిగిస్తున్నట్లు ఈ సందర్భంగా అధికారులు ప్రకటించారు. రాత్రి 1 గంటలకు చివరి స్టేషన్ నుంచి చివరి రైలు ప్రారంభం అవుతుందని అక్కడి నుంచి మరో చివరి స్టేషన్ కు చేరుకునే సరికి 2 గంటల సమయం పడుతుందన్నారు. అలాగే వినాయక నిమజ్జనాలు జరిగే ట్యాంక్ బండ్ సమీపంలోని మెట్రో స్టేషన్లలో రద్దీని బట్టి సర్వీసులను పెంచడం, సమయంలో మార్పులు చేస్తామని అధికారులు మెట్రో అధికారులు తెలిపారు. వినాయ నిమజ్జనం కారణంగా రద్దీ ఎక్కువగా ఉండే స్టేషన్లలో, ఖైరతాబాద్, లకిడికపూల్, అసెంబ్లీ, నాంపల్లి, ఉస్మానియా మెడికల్ కాలేజ్ స్టేషన్ లో అత్యధికంగా రద్దీ ఉంటుంది.



## వరంగల్ జిల్లా ట్రై సిటీలో రెండు రోజులు ట్రాఫిక్ ఆంక్షలు

### వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝు వెల్లడి

వరంగల్ జిల్లా ట్రై సిటీలో రెండు రోజులు (16,17)న ట్రాఫిక్ ఆంక్షలు అమలులో ఉంటాయని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝు వెల్లడించారు. గణేష్ నిమజ్జన సందర్భంగా ఈనెల 16 మధ్యాహ్నం 12.00 నుండి మరుసటి రోజు తేది 17-09-2024 ఉదయం 10.00 గంటల వరకు ట్రాఫిక్ ఆంక్షలు పాటించాలని ప్రజలకు సూచించారు.



వరంగల్ జిల్లా, సెప్టెంబర్ 15 (తీన్మార్ న్యూస్): వరంగల్, హన్మకొండ, కాజీపేట ట్రై సిటి పరిధిలో వినాయక నిమజ్జనం సందర్భంగా నిర్వహించే శోభాయాత్ర ఎలాంటి అటకం లేకుండా పోలీసులు ఏర్పాట్లు చేస్తున్నారని అన్నారు. నిమజ్జనానికి

మిగతా 2 లో

## ప్రజాపాలన దినోత్సవంకు జిల్లా కలెక్టరేట్లలో ఏర్పాట్లు

### ప్రభుత్వ కార్యాలయాల్లో పతాకావిష్కరణకు ఉత్తర్వులు జారీ




తెలంగాణ విమోచన దినోత్సవం సెప్టెంబర్ 17ను సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం తెలంగాణ ప్రజాపాలన దినోత్సవంగా నిర్వహిస్తున్న క్రమంలో ప్రజాపాలన దినోత్సవం నిర్వాహణకు అన్ని జిల్లాల కలెక్టరేట్ లలో ఏర్పాట్లు సాగుతున్నాయి. అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో, స్థానిక సంస్థల్లో జాతీయ పతాకావిష్కరణలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది.

తెలంగాణ బ్యూరో, సెప్టెంబర్ 15 (తీన్మార్ న్యూస్): తెలంగాణలోని 33 జిల్లాల్లో జెండా ఆవిష్కరణ చేసే ప్రజా ప్రతినిధుల పేర్లను ప్రభుత్వం ఖరారు చేసింది. మరోవైపు, కేంద్ర ప్రభుత్వం సెప్టెంబర్ 17ను తెలంగాణ విమోచన దినోత్సవంగా హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో అధికారిక కార్యక్రమాలు నిర్వహిస్తోంది. తాజాగా, రాష్ట్రంలో తొలిసారి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సెప్టెంబర్ 17ను తెలంగాణ ప్రజా పాలన దినోత్సవంగా

మిగతా 2 లో

## తెలంగాణ నాల్గవ పీసీసీ చీఫ్‌గా బొమ్మ మహేష్ కుమార్ గౌడ్



గాంధీ భవన్లో బాధ్యతలు స్వీకరించిన మహేశ్ కుమార్

రాష్ట్రంలో నలుమూలల నుంచి తరలి వచ్చిన కార్యకర్తలు

.. వివరాలు 2లో

## అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిమజ్జన చేసుకోవాలి



### ములుగు డిఎస్పి రవీందర్

### మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్న డిఎస్పీ

ములుగు జిల్లా, సెప్టెంబర్ 15 (తీన్మార్ న్యూస్): ములుగు జిల్లా జంగాలపల్లి క్రాస్ రోడ్డు గ్రామంలో వివేకానంద యూత్ ఆధ్వర్యంలో దాత కూనూరు అశోక్ ఏర్పాటుచేసిన మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ములుగు డిఎస్పి రవీందర్

మిగతా 2 లో

## రాహుల్ గాంధీపై కేంద్ర మంత్రి రవ్‌నీత్ సింగ్ తీవ్ర వ్యాఖ్యలు




### రాహుల్‌ను నెంబర్ వన్ టెర్రరిస్ట్ గా ఆరోపణలు

న్యూ ఢిల్లీ, సెప్టెంబర్ 15 (తీన్మార్ న్యూస్): లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పై కేంద్ర మంత్రి రవ్‌నీత్ సింగ్ బిట్టూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. రాహుల్‌ను నెంబర్ వన్ టెర్రరిస్ట్‌గా ఆరోపణలతో

మిగతా 2 లో

## దేశంలోనే ఆరోగ్య సేవలు గల మొదటి మెట్రో స్టేషన్



గ్రేటర్ హైదరాబాద్ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి

.. వివరాలు 2లో

## గాంధీ, కౌశిక్‌రెడ్డిల వివాదంపై సీఎం కీలక వ్యాఖ్యలు

మొదటి పేజీ తరువాయి

వచ్చిందని ప్రశ్నించారు. ప్రజలు విశ్వసించి కాంగ్రెస్‌కు అధికారం ఇచ్చారని అన్నారు. తాము రుణమాఫీ చేస్తే రాజీనామా చేస్తామని మాట్లాడిన వారు ఇప్పుడు ఎక్కడ దాక్కున్నారని అడిగారు. రాజీనామా చేస్తే సిద్దిపేటకు పట్టిన పీడ విరగడయ్యేదని అన్నారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే హామీలను అమలు చేశామని అన్నారు. 30 వేల మందికి ఉద్యోగ నియామక పత్రాలు, 35 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇచ్చినట్లు తెలిపారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలు మనకు సెమీ ఫైనల్ లాంటివని 2029లో ఫైనల్స్ జరుగబోతున్నాయని అన్నారు. రాహుల్ గాంధీని ప్రధాన మంత్రి చేసినప్పుడే ఫైనల్స్ గెలిచినట్లు అని వెల్లడించారు. అంతకుముందు తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్ బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పలువురు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ సీనియర్ నేతలు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి సంచలన ప్రకటన

మొదటి పేజీ తరువాయి

మరోవైపు సీఎం రేవంత్ అపోసిషన్ పార్టీ బీఆర్‌ఎస్ ను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నారు. ఈ నేపథ్యంలో సచివాలయం ముందు దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. దీని ఆవిష్కరణకు కాంగ్రెస్ హైకమాండ్ సోనియా గాంధీ లేదా రాహుల్ గాంధీలు రావొచ్చని ప్రచారం జరిగింది. కానీ అనూహ్యంగా వారు రావడం మీద సస్పెన్స్ ఏర్పడింది. ఈ క్రమంలో తాజాగా సీఎం రేవంత్ రెడ్డి సంచలన ప్రకటన చేశారు. తెలంగాణలోని సచివాలయం ముందు ఈరోజు సాయంత్రం 4 గంటలకు రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్నట్లు తెలిపారు. దీనికి మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు రావాలని కూడా సీఎం రేవంత్ పిలుపునిచ్చారు. అయితే ఇప్పటికే పలుమార్లు కాంగ్రెస్ నేత రాజీవ్ గాంధీ విగ్రహం ఆవిష్కరణ వాయిదా పడుతూ వచ్చిన విషయం తెలసిందే. ఈ క్రమంలో సీఎం రేవంత్ రెడ్డి చేసిన ప్రకటనను బీఆర్‌ఎస్ నేతలు ఖండిస్తున్నారు. తెలంగాణకు ఏ మాత్రం సంబంధంలేని వ్యక్తిని తీసుకొచ్చి తెలంగాణ తల్లివిగ్రహాన్ని ఏర్పాటు కోసం ఉంచిన స్థలంలో రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటు చేయడం ఎంత వరకు సమంజసమన్నారు. తామ ప్రభుత్వం మరల రావడం ఖాయమని, అప్పుడు మాత్రం సకల మర్యాదలతో రాజీవ్ గాంధీ విగ్రహాన్ని అక్కడి నుంచి తరలిస్తామన్నారు.

## దేశంలోనే ఆరోగ్య సేవలు గల మొదటి మెట్రో స్టేషన్

హైదరాబాద్, సెప్టెంబర్ 15 (తీన్మార్ న్యూస్): దేశంలోనే మొట్టమొదటి సారిగా హైదరాబాద్ మెట్రో స్టేషన్‌లలో ఆరోగ్య సేవలు అందుబాటులోకి రావడం గర్వకారణమని గ్రేటర్ హైదరాబాద్ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి తెలిపారు. మిట్టా ఎక్స్‌లెన్స్ ఆధ్వర్యంలో ఆదివారం ఎల్‌బీనగర్ మెట్రో స్టేషన్‌లో పాలీ హెల్త్ క్లినిక్ అందుబాటులోకి తీసుకువచ్చినట్లు చెప్పారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మేయర్ గద్వాల్ విజయలక్ష్మి హాజరయ్యారు. ఎల్‌బీనగర్ వరకు మెట్రో రైల్లో ప్రయాణించిన ఆమె ఆ స్టేషన్‌లో లాంఛనంగా ఆరోగ్య సేవలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ గద్వాల్ విజయలక్ష్మి మీడియాతో మాట్లాడుతూ మెట్రో ప్రయాణికులతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు కూడా ఈ వైద్య సేవలను వినియోగించుకోవచ్చని సూచించారు. తొలిసారిగా హెల్త్ ఏటీఎం కూడా అందుబాటులోకి వచ్చిందని చెప్పారు. రక్త పరీక్షలు, డయాగ్నస్టిక్ సౌకర్యం, మెడికల్ షాప్, వైద్య నిపుణులు, ఫిజియోథెరపీ, టెలీమెడిసిన్, డెంటల్ కేర్ ఇలా అన్నీ సౌకర్యాలు మెట్రో స్టేషన్‌లో ఉంటాయన్నారు. ఆధునిక కార్పొరేట్ స్థాయి వైద్యం మెట్రో స్టేషన్‌లలో అందుబాటులోకి రావడం దేశంలోనే రికార్డు అని మేయర్ గద్వాల్ విజయలక్ష్మి వివరించారు.

## ప్రజాపాలన దినోత్సవంకు జిల్లా కలెక్టరేట్లలో ఏర్పాట్లు

మొదటి పేజీ తరువాయి

జరపాలని నిర్ణయించింది. మంత్రులు సహా స్పీకర్, శాసనమండలి చైర్మన్ ప్రభృతులు ఎక్కడెక్కడా జాతీయ జెండా ఎగురవేయాలన్నదానిపై అధికారులకు ఆదేశాలిచ్చారు. 1948 సంవత్సరం సెప్టెంబర్ 17న నిజాం నిరంకుశ పాలన నుంచి పూర్వపు హైదరాబాద్ రాష్ట్రం భారత యూనియన్‌లో విలీనమైంది. తెలంగాణ ప్రజలు స్వేచ్ఛ, స్వాతంత్రాలు పొందిన ఈ రోజును కమ్యూనిస్టులు తెలంగాణ విముక్తి దినంగా, కాంగ్రెస్ తెలంగాణ విలీన దినోత్సవంగా, బీజేపీ తెలంగాణ విమోచన దినంగా, బీఆర్‌ఎస్ ప్రభుత్వం తెలంగాణ జాతీయ సమైక్యతా దినోత్సవంగా, న్యూడెమోక్రసీ వంటి పార్టీలు తెలంగాణ విద్రోహ దినంగా పాటిస్తువస్తున్నాయి. సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం సెప్టెంబర్ 17ను 'ప్రజాపాలన దినోత్సవం'గా జరుపుకుంటామని పేర్కొంది. అయితే గతంలో రేవంత్‌రెడ్డి టీపీసీసీ అధ్యక్షుడిగా హైదరాబాద్ విలీన దినోత్సవాన్ని తాము అధికారంలోకి వచ్చాక అధికారికంగా నిర్వహించి త్రివర్ణ పతాకంతో పాటు ప్రత్యేక రాష్ట్ర పతాకాన్ని కూడా ఎగురవేస్తామని చెప్పారు. అయితే అనూహ్యంగా 'తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం' వేడుకలను ప్రకటిస్తూ ఉత్తర్వులు విడుదల చేశారు. 1948 సెప్టెంబర్ 17న తెలంగాణలో ప్రజాస్వామిక పాలన శకం ఆరంభమైన సందర్భాన్ని పురస్కరించుకుని రాష్ట్రంలో ప్రజాపాలన దినోత్సవం నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. మంగళవారం పబ్లిక్ గార్డెన్ లో నిర్వహించే ప్రజాపాలన దినోత్సవ వేడుకల్లో సీఎం రేవంత్ రెడ్డి జాతీయ జెండా ఆవిష్కరణ చేసి ప్రసంగించనున్నారు.

## అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిమజ్జన చేసుకోవాలి



మొదటి పేజీ తరువాయి

హాజరయ్యారు. ఈ సందర్భంగా గణేశుడికి గ్రామస్తులు, ఉత్సవ కమిటీ తో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్న ప్రసాద వితరణ దాత మాజీ పిఎసిఎస్ చైర్మన్ కునూరు అశోక్ తో కలిసి భక్తులకు ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ములుగు డిఎస్పి రవీందర్ మాట్లాడుతూ ఆ గణేశుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఐశ్వర్యాలతో ఉండాలని ఆ దేవుడిని ప్రార్థించినట్లు తెలిపారు. మానవసేవే మాధవ సేవగా భావించే ప్రతి ఒక్కరు ఈ నవరాత్రులు శాంతియుతంగా సుఖసంతోషాలతో నిర్వహిస్తున్నట్లు వారందరికీ ఆ దేవుడి ఆశీస్సులు ఉంటాయని, ఇలాంటి సేవా కార్యక్రమాలు మరిన్ని జరుపుతూ ముందుకు సాగాలని యువతకు సూచించారు. అన్ని రకాలుగా పోలీస్ శాఖ కూడా సోమవారం జరగబోయే నిమజ్జన కార్యక్రమంలో ఏర్పాటు చేస్తున్నట్లు అందరికీ తెలిపారు. అలాగే యువత కూడా ఈ తొమ్మిది రోజులు భక్తిశ్రద్ధలతో ఎలా ముందుకు సాగారో సోమవారం జరిగే నిమజ్జన కార్యక్రమంలో కూడా శాంతియుతంగా ముందుకు సాగాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ శాఖ వారికి ఇతర శాఖ వారందరితో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలని డిఎస్పి రవీందర్ సూచించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కో-ఆర్డినేటర్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు-గొల్లపల్లి రాజేందర్, ఇంచర్ల మాజీ సర్పంచ్ ముశ్నేపల్లి కుమార్ గౌడ్, జక్కుల రవి, మునిగల సురేష్, బొడిగే బిక్షపతి, గుండె మొగిలి, గుండె రాజిరెడ్డి, యూత్ సభ్యులు బురం వెంకటేష్, బాలాజీవై ప్రశాంత్,పోతిరెడ్డి ప్రశాంత్, ప్రణయ్ , ఇప్ప తేజ, కూనూరు రాజేష్, రాజు, రమేష్, రాగుల ప్రణయ్, కిరణ్,మధుకర్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీపై కేంద్ర మంత్రి రవ్‌నీత్ సింగ్ తీవ్ర వ్యాఖ్యలు

మొదటి పేజీ తరువాయి

పేర్కొన్నారు. సిక్కు వర్గాలను ఉద్దేశించి అమెరికా పర్యటనలో రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై మంత్రి స్పందిస్తూ, రాహుల్ గాంధీ అసలు భారతీయుడే కాదని అన్నారు."రాహుల్ గాంధీ ఇండియన్ కాదు. ఆయన ఎక్కువ సమయం బయటే గడిపారు. ఆయనకు ఈ దేశంపై ఏమాత్రం ప్రేమ లేదు. అందువల్లే విదేశాలకు వెళ్లినప్పుడల్లా భారతదేశాన్ని వక్రీకరించి మాట్లాడుతుంటారు. రాహుల్ చేసిన వ్యాఖ్యలను మోస్ట్ వాటెండ్ పీపుల్, వేర్పాటువాదులు, బాంబులు-తుపాకులు-బుల్లెట్ల తయారీ నిపుణులు మాత్రమే అభినందిస్తుంటారు. వాళ్లు కూడా రాహుల్ మాట్లాడినట్టే మాట్లాడతారు. అలాంటి వ్యక్తులు రాహుల్‌కు మద్దతు తెలుపుతున్నారంటే దేశంలో నెంబర్ వన్ టెర్రరిస్టు ఆయనే అవుతారు అని బిట్టూ విమర్శించారు.

# ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలుకు సర్కార్ అడుగులు

తెలంగాణ బ్యూరో, సెప్టెంబర్ 15 (తీన్మార్ న్యూస్): ఇందిరమ్మ ఇండ్లకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధానమంత్రి గ్రామీణ ఆవాస్ యోజన పథకాన్ని వర్తింపజేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నది. గత సర్కారు డబుల్ బెడ్‌రూమ్ పథకానికి ఈ నిధులు వినియోగించుకోకపోవడంతో అది భారంగా మారింది. కేంద్ర నుంచి నిధులు రాకపోవడంతో గత ప్రభుత్వం హయాంలో దాదాపు రూ. 359.56 కోట్లు నష్టపోయినట్లు నిర్ధారించారు. కేంద్రం నిబంధనలకు అనుగుణంగా డబుల్ బెడ్ రూమ్ పథకం లేకపోవడంతో నిధులు ఇచ్చేందుకు నిరాకరించింది. దాంతో రాష్ట్ర ప్రభుత్వానికి 2022లో రూ.190.79 కోట్లు, రూ.168.77 కోట్లు ఇవ్వకుండా ఆపేసింది. ఈ సారి ఇందిరమ్మ ఇండ్ల పథకానికి అలాంటి ఇబ్బందులు రావద్దని రాష్ట్ర సర్కార్ భావిస్తున్నది. అందుకే పీఎంఏవై రూల్స్‌కు లోబడి




నిబంధనలను రూపొందిస్తున్నట్లు తెలిసింది. ఈ మేరకు సీఎం రేవంత్ వద్దకు ప్రాథమికంగా తెలంగాణ హౌసింగ్ శాఖ రూపొందించిన నిబంధనలను పంపించినట్లు విశ్వసనీయంగా తెలిసింది. ముఖ్యమంత్రి ఆమోదం పొందిన వెంటనే 'ఇందిరమ్మ' ప్రక్రియ మొదలవుతుందని అధికారులు వెల్లడిస్తున్నారు. ఆ తర్వాతే లబ్ధిదారుల ఎంపిక రూపకల్పన ఉంటుందని వివరిస్తున్నారు. తెలంగాణ హౌసింగ్ శాఖ ఆధ్వర్యంలో రూపొందించే సాంకేతిక వేదిక ఆధారంగా స్థానిక రెవెన్యూ యంత్రాంగానికి అవగాహన చేయించాల్సి ఉంటుందని చెబుతున్నారు. అనంతరం గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించి లబ్ధిదారుల ఎంపిక చేస్తామని వెల్లడిస్తున్నారు. పీఎంఏవై నిబంధనలకు లోబడి చేస్తే ప్రతీ లబ్ధిదారుడికి కేంద్ర గృహ నిర్మాణ శాఖ నుంచి సుమారు రూ.2 లక్షల వరకూ వచ్చే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. మిగతా రూ.3 లక్షలను రాష్ట్ర ప్రభుత్వం మూడు విడతల్లో ఇవ్వనున్నట్లు తెలిసింది.

## వరంగల్ జిల్లా ట్రై సిటీలో రెండు రోజులు ట్రాఫిక్ ఆంక్షలు

మొదటి పేజీ తరువాయి

విగ్రహాలను తరలించే మార్గాల్లో ఎలాంటి ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ఉండేందుకుగాని ట్రై సిటి పరిధిలో వాహనాలకు విధించిన ట్రాఫిక్ ఆంక్షలను అందరు పాటించాలన్నారు.

ట్రాఫిక్ ఆంక్షలు

- ములుగు,భూపాలపల్లి వైపు నుండి వచ్చు భారీ వాహనములు హైదరాబాద్ కు వెళ్ళవలసినవి ఆరెపల్లి వద్ద ఔటర్ రింగ్ రోడ్డు నుండి వెళ్ళవలెను. భూపాలపల్లి పరకాల నుండి ఖమ్మం వెళ్ళవలసినవి ఆరేపల్లి వద్ద ఔటర్ రింగ్ రోడ్డు నుండి కరుణాపురం, మడికొండ, కడిపికొండ, నాయుడు పెట్రోల్ పంపు నుండి వెళ్ళవలెను.
- భూపాలపల్లి మరియు పరకాల నుండి వచ్చు భారీ వాహనాలు నర్సంపేట వైపు వెళ్ళవలసినవి కొత్తపేట, రెడ్డిపాలెం, జాన్పీరిలు గొర్రెకుంట నుండి వెళ్ళవలెను.
- సిటి లోపలికి వచ్చు భారీ వాహనములు సిటి అవతల ఆపుకోవలెను. నిమజ్జన సమయంలో ఎలాంటి వాహనములు సిటి లోపలికి అనుమతించబడవు.
- ములుగు మరియు పరకాల వైపు నుండి వచ్చే బస్సులు వయా పెద్దమ్మగడ్డ నుండి కెయుసి, సి.పి.ఓ. అంబేద్కర్ సెంటర్, ఏషియన్ శ్రీదేవి మాల్ మీదుగా బస్టాండ్కు చేరుకోవాల్సిఉంటుంది.
- హన్మకొండ బస్టాండ్ నుండి బయలుదేరి ములుగు వైపు, కరీంనగర్ వైపు వెళ్ళు బస్సులు వయా ఏషియన్ శ్రీదేవి మాల్, అంబేద్కర్ సెంటర్, సి.పి.ఓ ద్వారా కెయుసి, జంక్షన్ మీదుగా వెళ్ళవలెను.
- హన్మకొండ బస్టాండ్ నుండి బయలుదేరి నర్సంపేట, కొత్తగూడెం, భద్రాచలం, తొర్రూరు, ఖమ్మం వైపు వెళ్ళు బస్సులు వయా బాలసముద్రం, అదాలత్, హంటర్ రోడ్ మీదుగా వెళ్ళవలెను.
- వరంగల్ బస్టాండ్ నుండి హన్మకొండ వైపు వచ్చు బస్సులు చింతల్ బ్రిడ్జి నుండి రంగశాయిపేట్ మీదుగా నాయుడు పెట్రోల్ పంప్ సెంటర్, ఉర్సుగుట్ట, అదాలత్, బాలసముద్రం రోడ్ మీదుగా హన్మకొండకు చేరుకోవాలి.
- సిద్దేశ్వర గుండంలో నిమజ్జనం చేయు విగ్రహాలు 6 అడుగుల ఎత్తు వరకు ఉండి ట్రాక్టర్ మరియు %ూూూ ాజజు% లలో వచ్చే వాటిని మాత్రమే అనుమతించడం జరుగుతుంది మరియు అట్టి శోభాయాత్ర హంటర్ రోడ్, అదాలత్, %జూూ%, హన్మకొండ చౌరస్తా, బాలాంజనేయ స్వామి టెంపుల్ మీదుగా వెళ్లి నిమజ్జనం అనంతరం వయా శాయంపేట మీదుగా తిరిగి వెళ్ళవలెను.
- హనుమకొండ కు చెందిన భారీ వినాయక విగ్రహాలు కోట చెరువు లేదా చిన్న వడ్డేపల్లి చెరువులో నిమజ్జనం కు వెళ్ళవలెను.
- కోట చెరువు వైపు నిమజ్జనం కొరకు వెళ్ళే వాహనాలు పెద్దమ్మగడ్డ, ములుగు జంక్షన్, యం.జి.యం, ఆటోనగర్ మీదుగా కోటచెరువుకు వెళ్ళవలెను, కోట చెరువులో వినాయక విగ్రహ నిమజ్జన అనంతరం వాహనాలు హనుమాన్ జంక్షన్ , పెద్దమ్మగడ్డ నుండి కేయూసి జంక్షన్ మీదగా తిరిగి వెళ్ళవలెను.
- ఎక్సైజ్ కాలనీ, రెవెన్యూ కాలనీ మరియు వడ్డేపల్లి ప్రాంతాల నుండి వచ్చే వినాయక విగ్రహాలు అన్ని బంధం చెరువులో నిమజ్జనం చేయవలెను.
- చిన్న వడ్డేపల్లి చెరువులో నిమజ్జనం చేయు విగ్రహాలు కాశిబుగ్గ, పోచమ్మ మైదాన్, దేశాయిపేట మీదుగా వెళ్లి నిమజ్జనం అనంతరం వయా ఏనుమాముల మార్కెట్ నుండి కాశిబుగ్గ మీదుగా తిరిగి వెళ్ళవెళ్లాలని పోలీస్ కమిషనర్ వెల్లడించారు.

## తెలంగాణ నాల్గవ పీసీసీ చీఫ్‌గా బొమ్మ మహేష్ కుమార్ గౌడ్



హైదరాబాద్, సెప్టెంబర్ 15 (తీన్మార్ న్యూస్): తెలంగాణ పీసీసీ చీఫ్ గా మహేశ్ కుమార్ గౌడ్ బాధ్యతలు స్వీకరించారు. హైదరాబాద్ లోని గాంధీ భవన్ లో ఆదివారం ఆయన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించారు. రేవంత్ రెడ్డి ఆయనకు బాధ్యతలను అప్పగించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు. రాష్ట్ర నలుమూలల నుంచి కూడా కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఉదయం నార్సింగిలోని తన నివాసం నుంచి పెద్దఎత్తున వాహనాలు, వేలాది మంది కార్యకర్తలతో ఆయన గాంధీ భవన్ కు బయలుదేరారు. మధ్యాహ్నం 12.30 గంటల వరకు అసెంబ్లీ వద్ద ఉన్న గన్ పార్క్ కు చేరుకున్నారు. అక్కడి నుంచి నేరుగా గాంధీ భవన్ కు మహార్యాలీగా బయలుదేరి వెళ్లారు. ఆ ర్యాలీలో మహేష్ కుమార్ గౌడ్ తోపాటు ఏఐసీసీ ఇంచార్జ్ దీపాదాస్ మున్షీ, ఏఐసీసీ ఇంచార్జ్ కార్యదర్శులు, మంత్రులు, ముఖ్య నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

### గన్ పార్క్ వద్ద కనీవినీ ఎరుగని రీతిలో ర్యాలీ

గతంలో ఎప్పుడూ లేని విధంగా ర్యాలీని నిర్వహించారు. పెద్ద ఎత్తున వాహనాలు, గుర్రాలు, ఒంటెలు, బగ్గీ వాహనాలు, ఆదివాసీల నృత్యాలు, బోనాలు, శివ సత్తుల ప్రదర్శనలతో అద్భుతమైన ప్రదర్శనలతో భారీ ర్యాలీని నిర్వహించారు.

### మహేశ్ కుమార్ గౌడ్ గురించి

తెలంగాణ నాల్గవ పీసీసీ చీఫ్ గా బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను ఏఐసీసీ నియమిస్తూ సంచలన నిర్ణయం తీసుకుంది. మహేష్ కుమార్ బీసీ గౌడ్ సామాజిక వర్గానికి చెందిన నేత. ఆయన స్వగ్రామం నిజామాబాద్ జిల్లాని భీంగల్ మండలం రహత్ నగర్ గ్రామం. డిగ్రీ వరకు చదువుకున్న మహేశ్ కుమార్ గౌడ్.. 2021 నుంచి పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా, ఆర్గనైజేషన్ ఇంచార్జ్‌గా పార్టీకి ఆయన సేవలందించారు. ఆయన సేవలను గుర్తించి పార్టీ ఇటీవలే ఆయనకు ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీగా మండలిలో అవకాశం కల్పించింది.

అదేవిధంగా పలు పదవులను కూడా ఆయనకు పార్టీ హైకమాండ్ అప్పగించింది. 2013-14లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ గా పని చేశారు. 1986-1990 మధ్య నిజామాబాద్ జిల్లా ఎన్ఎస్ యూఐ ప్రెసిడెంట్ గానూ పని చేశారు. 1990-98 మధ్య ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఎన్ఎస్ యూఐ రాష్ట్ర అధ్యక్షుడిగా, 1998-2000 మధ్య యువజన కాంగ్రెస్ కార్యదర్శిగానూ పని చేశారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి లేఖ

మొదటి పేజీ తరువాయి

పేర్కొన్నారు. సెప్టెంబర్17ను ప్రజాపాలన దినోత్సవంగా నిర్వహించడం ప్రజల దృష్టిని మరల్చడమేనని కిషన్‌రెడ్డి సీఎం రేవంత్ రెడ్డికి లేఖ రాశారు

అంతేకాదు సీఎం రేవంత్ రెడ్డికి రాసిన లేఖలో నిజాం, అతని ప్రైవేట్ సైన్యం రజాకార్ల క్రూరత్వాల నుండి ఈ ప్రాంతాన్ని విముక్తి చేయడానికి హైదరాబాద్ సంస్థాన్ ప్రజలు సంవత్సరాల తరబడి ఆత్మీయ పోరాటాన్ని కొనసాగించారని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి గుర్తు చేసుకున్నారు. తెలంగాణ బిడ్డగా ఆ కష్టాలు మీకు(రేవంత్ రెడ్డి) బాగా తెలుసు. ఈ ప్రక్రియలో చాలా మంది తమ ప్రాణాలను అర్పించారు. వేలాది మంది అపరిమితమైన హింసను తట్టుకున్నారన్నారు. తెలంగాణ విముక్తి అనేది ధైర్యసాహసాలు, త్యాగం, బలిదానాల హృదయాన్ని కదిలించే కథ. అందుకే, అమరవీరుల త్యాగానికి తగిన విధంగా సెప్టెంబర్ 17వ తేదీని మనం స్మరించుకోవాలి. అటువంటి సంస్మరణ ఉద్దేశ్యం ప్రస్తుత తరాలకు దేశభక్తి, జాతీయవాద ఉత్సాహంతో ప్రేరేపించడం, విముక్తి ప్రాచీన చరిత్రను వారికి తెలియజేయడం ఎంతైనా అవసరమన్నారు.

అయితే తెలంగాణ విముక్తి దినోత్సవానికి పేరు మార్చడం వెనుక రాజకీయం దాగి ఉందని విరుచుకుపడ్డారు. మీ ఉద్దేశం పోరాటం ప్రధాన అంశాల నుండి ప్రజల దృష్టిని మరల్చడమేనని అనిపిస్తుందన్నారు. తెలంగాణ విముక్తికి పేరు మార్చి హైదరాబాద్ విముక్తిని వర్ణించాలంటే, రాచరికం నుండి ప్రజాస్వామ్యానికి మరొక అధికార పరివర్తన వీరోచిత పోరాటాన్ని అణచివేయడమే కాకుండా బుజ్జగింపు రాజకీయాలను మరింతగా ప్రచారం చేస్తుందని మండిపడ్డారు. దీనికి విరుద్ధంగా, విముక్తిని సాధ్యం చేసిన వారి ధైర్యానికి, త్యాగానికి, పరాక్రమానికి నివాళులు అర్పించే రూపంలో తనకు అర్హమైన గుర్తింపును ఇవ్వడం ద్వారా గత కొన్నేళ్లుగా నరేంద్ర మోదీ ప్రభుత్వం సెప్టెంబర్ 17వ తేదీని స్మరించుకుంటూ వస్తోంది. అందువల్ల ప్రజల నుండి సత్యాన్ని తుడిచివేయడానికి నిర్మొహమాటంగా ప్రయత్నించే నిష్కపటమైన ఆచారానికి చరిత్రను తుడిచివేసే మీ ప్రయత్నంలో భాగస్వామి కాలేనన్నారు కిషన్ రెడ్డి. సెప్టెంబరు 17వ తేదీని అపారమైన ప్రాముఖ్యత కలిగిన రోజుగా గుర్తించడం, చివరికి విముక్తి సత్యాన్ని అర్థం చేసుకోవడానికి అంగీకరించడానికి మీ ప్రయాణంలో మొదటి అడుగు అని విశ్వసిస్తున్నానని కిషన్ రెడ్డి.. సీఎం రేవంత్ రెడ్డికి రాసిన లేఖలో పేర్కొన్నారు. కేంద్రం అధికారికంగా విమోచనదినోత్సవం నిర్వహిస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం కూడా సెప్టెంబర్ 17ను.. విమోచన దినోత్సవంగా నిర్వహించాలని కిషన్‌రెడ్డి కోరారు.

## బొల్లికుంటలో గణనాథుడికి ఘనంగా పూజలు

### అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే రేవూరి





వరంగల్, సెప్టెంబర్ 15 (తీన్మార్ న్యూస్): గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్ పరిధిలోని 17వ డివిజన్ బొల్లికుంట గ్రామంలో మహా గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం రాత్రి నాకౌట్ బాయ్స్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి విచ్చేసి విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ అన్ని దానాల్లోకెల్లా అన్నదానం మహా దానమని అన్నారు. ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాలుపంచుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఆధ్యాత్మిక భావంతో మానసిక శక్తి సిద్ధించడంతో పాటు సేవా దృక్పథం అలవడుతుందని, స్నేహపూర్వక వాతావరణం నెలకొంటుందన్నారు. వినాయక చవితి నవరాత్రులు ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో జరుపుకుంటూ లోక క్షేమం కోసం పూజలు, అన్నదానాలు నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. ఆ గణనాథుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలు ఆయురారోగ్యాలతో కలకాలం వర్ధిల్లాలని ఆయన ఆకాంక్షించారు.